# మందు కోసం

## అంబుజా భూషణ్

పిడికిళ్ళు బిగించి ముఖం పైకెత్తి పరుగెడుతున్నాడు రావుడు.

వాడి కాళ్ళ క్రింద తార్రోడ్డు చకచకా జారిపోతున్నది.

చెమటతో బట్టలు పూర్తిగా తడిసిపోయాయి.

ఆయాసంతో వాడి ఛాతీ ఎగిరెగిరి పడుతున్నది.

గుండె ఎగిరొచ్చి గొంతులో ఇరుక్కున్నట్లుగా ఉంది. ఐనా వాడు పరుగాపలేదు. వాడి కళ్ళ ముందు శవంలా పడి ఉన్న నర్సయ్య తాత మెదుల్తున్నాడు.

ఆ రోజు బస్సు దిగి "తాతా పో తాతా బలే ఆకలిగా ఉంది. బువ్వొండావా" అంటూ తడిక తోసుకొచ్చిన రావుడికి పాకంతా బోసిగా కనిపించింది.

అసలు పొయ్యంటించిన గుర్తులే లేవు. ఎక్కడి వల్లు అక్కడ బోర్లించి ఉన్నాయి.

"తాత పని లోంచి ఇంకా రాలేదా" అనుకుంటూ గూడు వంక చూశాడు.

తాత తీసుకెళ్ళే సామాన్ల సంచి గూట్లోనే ఉంది.

'ఎక్కడికెళ్లాడబ్బా' అనుకుంటూ బీడీ ముట్టించి బైటికొచ్చాడు.

అంతలో పక్కింటి పిల్లాడొచ్చి రావుడన్నా మరి తాతని ఎంకటేసన్న ఆసిపత్రికి తీసికెళ్ళాడని చెప్పాడు.

రావుడికి గాబరా వేసింది. "తనూరికి వెళ్ళేటప్పుడు బాగానే ఉండాడే ఇంతలో ఏమైందబ్బా జరంగాని వొచ్చిందా! లేక తన మీద బెంగేసుకున్నాడా! లేక ఏ బస్సు కిందనో గాడి కిందనో" రావుడిక ఆగలేకపోయాడు.

బీడీ అవతల పారేసి ధర్మాసుపత్రివైపు పరుగందుకున్నాడు.

మధ్య దారిలోనే ఎదురయ్యాడు ఎదురింటి ఎంకటేసు.

"ఊఁష నేనే వొచ్చినా"

"ఏడంట ఏడి సువ్వెళ్లిన కాడ్నుంచి జ్వరంలో పడిపోయేడురా. పైగా వాంతులు. రాత్రంతా గొడ్డులా మూల్గుతుంటే సూడ్లేక పోయాననుకో"

"సరేగానీ రావుడూ ఎక్కువ కూలీ ఇత్తున్నారని ముసిలోడ్ని వొదిలి పొరుగూరికి పరుగెట్టావు. ఏ మాత్రం పోగేసినా వేంటి" వెంకటేసన్నాడు.

"ఏమీ లేదన్నా మనలాంటి కూలోళ్ళకి ఏడున్నా వొకటే. పని సేపిచ్చుకునేటప్పుడేమో గూళ్ళ మీదుంటారు కూలీయబోయేటప్పటికి చేతులు రావు ఎదవనాయాళ్ళకి."

"మరి నే పోతున్నా ఈ మొందంట ఎయ్యి ముసలాయనకి" చేతిలో మందు సీసా రావుడికిచ్చి వెళ్ళాడు వెంకటేసు.

ఆ మందు రెండ్రోజులు వాడినా ఏ మాత్రం తగ్గలేదు సరిగదా మరింత ఎక్కువైనది. రావుడు బెంబేలెత్తిపోయి ప్రయివేటు డాక్టరుకి చూయించాడు.

అతగాడు కాసేపు పరీక్షించి వో ఇంజక్షనేసి "ఈ మందు తెచ్చి వాడు లేకుంటే ప్రమాదం" అని వో చీటి రాసిచ్చాడు.

రావుడి చేతిలో డబ్బులన్నీ ఐపోయాయి "మళ్ళీ మందు కొనుక్కురా" అనేసరికి వాడికి కాళ్ళు చేతులు ఆడలేదు.

"సూది మందేసాడుగా సామీ మళ్ళీ మందెందుకు" అమాయకంగా అడిగాడు.

"అన్నం వొక్కటి తింటే సరిపోద్దటయ్యా దాంతోబాటు కూర వేసుకోవద్దా అట్లాగే ఈ మందు కూడా"

"ఎంతవుతుంది సామీ ఈ మందుకి"

"ఇరవై ఐదు"

"ఏదో కూలి కోసం వాసిని ఎప్పుడూ సంపాదించుకుంటున్నాడే గాని అంత ఖరీదైన మందులు తెచ్చే వాడి దగ్గర నోట్లు లేవు" అందుకే తాతని గుడిసెలోకి చేర్చి అప్పు కోసం బయలుదేరాడు.

పేటంతా తిరిగినా వాడికి అప్పు పుట్టలేదు. అందరూ తమలాగే కూలీ చేసుకొని కడుపు నింపు కునేవాళ్ళు.

రావుడికేం చేయాలో తోచలేదు.

ఏ వస్తువన్నా కుదవ పెడదామా అంటే మట్టి వల్లు తప్ప ఏమీ లేవు.

నులక మంచానబడి మూలుగుతున్న తాతని చూస్తుంటే గుండెలు పిండుతున్నట్లుగా ఉంది.

"ఏం చేయాలి"

"ఈ మందు వాడకపోతే తాత బతకడా?"

"అంటే సచ్చిపోతాడా!"

'తల్లి తండ్రీ ఎవరో తెలీని తనని కడుపులో పెట్టుకు సాకాడు తాత"

"ఎర్రటి ఎండలో వడగాల్పుల్లో సైతం చెప్పులు కుడుతూ తన కడుపు నింపేవాడు"

వొక్క క్షణం కనిపించకపోయినా "రావుడూ వోరి రావుడూ" అని పేటంతా తిరిగేవాడు.

ఇన్నాళ్ళు తనకి కష్టం వొస్తే తాతకు చెప్పకొని ఓదార్పు పొందేవాడు.

"సుఖం వొస్తే తాతతో కల్సి నవ్వేవాడు"

"ఇక నుంచీ ఈ చిల్లుల గుడిసెలో తనొక్కడేనా" అనుకోగానే ఏడుపు తన్నుకొచ్చింది.

"తాతా నువ్వు లేకుండా నేనెట్టా ఉండను తాతా"

"నిన్నెలా బతికించుకోను తాతా" అంటూ భోరున ఏడ్చాడు.

"ఏడుస్తున్నావురా రావుడూ ఏం చేయనురా! నాకూ నిన్నిడిసి చచ్చిపోవాలని లేదురా"

మీసాలువొచ్చినా నువ్వింకా పాల లాంటి వోడివేరా! వొఠి అమాయకపు పచ్చివి. నిన్ను దిక్కుమాలోడ్ని చేసి పోటం నాకు ఇట్టం లేదురా! నీ పెళ్ళి సూడాలని నీ బిడ్డల్ని ఎత్తుకోవాలనీ నాకు మాత్రం లేదురా. ఏం చేంచేత్తా ఆ దేవుడికి దయలేదు. ఊరుకో తాత కళ్ళల్లో నీళ్ళు ఎర్రని గుడ్లు చూడగానే రావుడి కళ్ళు మెరిసాయి.

"తాతా నువ్వు నువ్వు బతుకుతావు నిన్ను నేను బతికించుకుంటా" నర్సయ్యని ఊపేశాడు ఆత్రంగా.

"ఎట్టారా" తాత కళ్ళల్లో బోల్డంత విస్మయం.

**మూల మూలల్లో దాగిన సంతోషం ఒక్కసారిగా మూతి మీదికి తన్నుకొచ్చింది. క్షణం ఆలస్యం చేయకుండా మందుకోసం పరుగందుకున్నాడు. కానిస్టేబుల్ కనకరాజు లాఠీ ఊపుకుంటూ రోడ్డమ్మట నడుస్తున్నాడు.**

...చ్చా లాగే కోటేసు మన ఆసుపత్రిలో ...డబ్బు లిచ్చేరంట''

...తున్నా''

...ల్లో కూసింత భయం 'చాలా మెరుపు' ...చేతిలో నోట్లు చూసుకోగానే సంబర...

...మూలల్లో దాగిన సంతోషం ఒక్కసారిగా ...కి తన్నుకొచ్చింది.

...ఆలస్యం చేయకుండా మందుకోసం ...న్నాడు.

...కనకరాజు లాఠీ ఊపుకుంటూ ...నడుస్తున్నాడు. డ్యూటీ ఐపోయినా ఇంటికి ...టం లేదు.

...అరగంట నుంచి తిక్క తిక్కగా ఉంది. ...తున్నట్లుగా ఉంది.

...ఈ పాటికి నాలిక మీద పడే మందు చుక్క ...పడలేదు. అందుకే పిచ్చెత్తిన వాడిలా ...డు.

...పైసాలేదు. ఉన్నదంతా పొద్దునే ...ది భార్య రత్నం.

...రోజు లేచి ఎవరి ముఖం చూశానో గానీ ...తగిలి చావలేదు''

...ంటూ నడుస్తున్న కనకరాజుకి తనని దాటి పరిగెడుతున్న రావుడు కనిపించాడు. వాడి చేతిలో నోటు చూడగానే ప్రాణం లేచి వచ్చింది. కళ్ళు మెరిసాయి.

బ్రాందీ బాటిల్ గుర్తురాగానే నోట్లో నీరు జివ్వున ఊరింది.

అంతే కనకరాజు చప్పున పక్క సందులోకి దూరి అడ్డదారంట పరిగెట్టి రావుడికి అడ్డంగా నిల్చున్నాడు లాటి ఊపుతూ.

పరుగెడుతున్న రావుడు పోలీసుని చూచి ఠక్కున ఆగిపోయాడు.

"ఏరా ఎదవ నాయాలా నా కళ్ళ ముందే ఆ పెద్ద మనిషి జేబు కొట్టి పరుగెడతావా. పోలీసులంటే అంత చేతగాని వాళ్ళనుకున్నావురా'' ఉరుముతూ రావుడి చేతిలో నోట్లు లాక్కున్నాడు.

"ఏంది సామీ నేను దొంగని కాదు. నేనే దొంగతనం చేయలేదు" పిచ్చిగా అరిచేడు రావుడు

''మొకం చూస్తే తెలీదరా దొంగనాకొడకా''

నేను నేను మందు కోసం ఎల్తున్నా సామీ నేనే దొంగతనం చేయలా. ఇది నా రగతం అమ్ముకున్న డబ్బు. నా డబ్బు నాకియ్యండి సామీ నా తాతని బతికించుకోవాల'' చేతులు జోడించాడు రావుడు.

''ఫో ఫో ఎదవ నాయాలా అబద్దాలు కూడానా అట్టా మాట్లాడావంటే బొక్కలో తోస్తా. రావుడికి ఒక్కసారిగా కళ్ళ ముందు చీకటి తెరలు దిగాయి.

''ప్రాణం కాపాడుకునే కోసం ఒక మనిషి మందు కోసం ఎదుర చూస్తుంటే''

''ప్రాణం తీసే మందు కోసం పరిగెడుతున్నాడు మరో మనిషి''

*

